




# మనం

చిత్తూరు | తిరుపతి

శనివారం 14 మార్చి 2026

4 పేజీలు






# రైతుల శ్రేయస్సే ప్రభుత్వధ్యేయం






- "రైతు బిడ్డ చంద్రన్న" పరిపాలన రైతు కుటుంబాలకు ఎంతో అండ..
- గొల్ల నరసింహ యాదవ్
- పుంగనూరు లో పియంకిషాన్,రైతు భరోసా చెక్కులు పంపిణీ

పుంగనూరు మార్చి 13 మనం న్యూస్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తున్నాయని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవ్ అన్నాడు.శుక్రవారం పీఎం కిసాన్22విడత,రైతు భరోసా మూడో విడత నిధులు విడుదల లో భాగంగా పుంగనూరు నియోజకవర్గ కేంద్రం యంపిడిఓ కార్యాలయం ఆవరణలో నరసింహ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని "పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ" నియోజకవర్గం నిధులను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అస్సాం స్టేట్ లోని గౌహతి నుండి 22 వ విడత పి.యం కిసాన్ నిధులను,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 3వ విడత అన్నదాత సుఖీభవ నిధులను రైతుల అకౌంట్లకు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం పుంగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్. సమీపతి ఆధ్వర్యంలో పుంగనూరు ఎంపీడీఓ ఆఫీస్ నందు ఏర్పాటు చేయడం జరిగింది.నరసింహ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరిం చారు. ఒక్క పుంగనూరు నియోజకవర్గానికి సంబంధించి 37,191మంది రైతులకు గాను రూ 21.23 కోట్ల మెగా చెక్ ను ముఖ్య అతిథి నరసింహ యాదవ్ చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. తదుపరి ప్రధానమంత్రి , రాష్ట్ర ముఖ్యమంత్రి నిధుల విడుదల కార్యక్రమం యొక్క ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులకు తిలకించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా కింద 4 వేలు పీఎం కిసాన్ ద్వారా 2వేలు మొత్తం 6వేలరూపాయలు రైతుల ఖాతాలో నేడు జమ అయిందన్నారు.ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రతి సంవత్సరం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రైతులకు 20వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేసి రైతులను ఆదుకుంటున్నారని నర్సింగ్ యాదవ్ అన్నారు.అదేవిధంగా జిల్లాకు హంద్రీ– నీవా, ద్వారా నీళ్లు తెచ్చి రైతులకు సస్యశ్యామలంగా పంటలు పండే విధముగా కృషి చేస్తున్నారన్నారు. జిల్లాలోని అన్ని చెరువులను హంద్రీ – నీవా కాలవ ద్వారా నీళ్ళునింపి రైతులకు సాగు,తాగు నీటి కొరత లేకుండా కూటమి ప్రభుత్వం చేస్తుందని అన్నారు.రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రైతులకు వరగపెట్టింది ఏమీ లేదని గత ప్రభుత్వంలో 13వేలు ఇస్తే కూటమి ప్రభుత్వం 20 వేలకు చేసిందని ఆయన అన్నారు.రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంగా రైతుల కోసం అనేక సబ్సిడీ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమల ఎయంసి చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, కూటమి పార్టీ నాయకులు శ్రీకాంత్, సి.వి రెడ్డి , విరుపాక్షి , జగదీష్ రాజు,వెంకట్ రెడ్డి ,రామకృష్ణమరాజు , కవిత, అధికారులు ఎడిఎ శివకుమార్, ఎడిఎ (యస్ సి) శివప్రసాద్, పశు సంవర్ధక శాఖ ఎడి మనోహర్ ,పట్టు పరిశ్రమ శాఖ ఎయస్ఓ అరుణ, పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సదుం, పులిచర్ల వ్యవసాయ అధికారులు రాధ, మోహన్ కుమార్, సుధాకర్, జ్యోతమ్మ, లీలా కుమారి మరియు హార్టికల్చర్ ఆఫీసర్ వరప్రసాద్, వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు విడతల్లో రూ.20,000 లు చొప్పున
# పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ


- పీఎం కిసాన్ పథకం అమలు
- జిల్లాలో 2,05,753 రైతులకు రూపాయలు 400కోట్ల రూపాయలు రైతుల బ్యాంక్ వ్యక్తిగత ఖాతాలకు జమ చేయడం జరిగింది
- విత్తనాలు ఎరువులు కొనుగోలుకు ఇన్పుట్ సహాయంగా అన్నదాత సుఖీభవ పథకం
- జిల్లాలో మైక్రో ఇరిగేషన్ విధానంలో ప్రస్తుతం 8 వేల హెక్టార్లలో హార్టికల్చర్ సాగు ఉందని, మరో 20 వేల హెక్టార్లలో సాగు చేసేందుకు అవకాశాలు ఉన్నాయి
- జిల్లా యంత్రాంగం రైతులు అన్ని రకాల ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాము
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి
- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



(చిత్తూరు, మార్చి 13 మనం న్యూస్): జిల్లాలో మైక్రో ఇరిగేషన్ విధానంలో ప్రస్తుతం 8 వేల హెక్టార్లలో హార్టికల్చర్ సాగు ఉందని, మరో 20 వేల హెక్టార్లలో సాగు చేసేందుకు అవకాశాలు ఉన్నాయి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు, శుక్రవారం చిత్తూరు నియోజకవర్గ పరిధిలో గుడిపాల మండలంలోని నరహరి పేట స్కూల్ ఆవరణలో ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్, కూటమి ప్రభుత్వ రాజకీయ పార్టీ ప్రతినిధులు, మండల స్థాయి రాజకీయ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూసీజన్లో రైతులకు ఇన్పుట్ సహాయం నిమిత్తం అన్నదాత సుఖీభవ మొదటి , రెండవ విడత కింద రూ.14 వేలు డిబిటి పద్ధతిలో నేరుగా రైతుల ఖాతాకు జమ చేయడం జరిగింది. ఈరోజు మూడో విడత భాగంలో కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం 4000 రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. మొదటి విడత, రెండో విడత , మూడవ విడత జిల్లాలో సుమారు 400 కోట్ల రూపాయలు, సుమారు రెండు లక్షల పదివేల మంది రైతులకు రైతుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు నగదును జమ చేయడం జరిగిందని వివరించారు.అర్హత కలిగిన ప్రతి రైతుకి పై పథకం అమలు చేయుచున్నామని తెలిపారు,జిల్లాలో రైతులు సూక్ష్మ నీటి సాగు పద్ధతులను ఆలంబించాలని, దీని ద్వారా చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ప్రధాన పంటగా వ్యవసాయ పంటలతో పాటు ఉద్యాన పంటల అభివృద్ధి మరియు పాడి పరిశ్రమపై దృష్టి పెట్టాలని రైతులను కోరారు. దీని ద్వారా అదనపు ఆదాయం సమ కోరుతుందని తెలిపారు. రైతుల పండించిన పంటకు మార్కెటింగ్ సౌకర్యంఅధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో వర్షపాతం తక్కువగా ఉన్నదని రైతుల ఉద్యానవన పంటలపై ఆసక్తి చూపాలని రైతులకు పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతికుప్పం నందు ఇజ్రాయిల్ టెక్నాలజీని తీసుకొచ్చినమనముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం కొరకు నిరంతరం సంక్షేమ పథకాలకు అమలు చేయుచున్నారుఅన్నం పెట్టే ప్రతి రైతు ముఖంలో సంతోషం చూడాలని సూపర్ సిక్స్ లో అన్నదాతసుఖీభవకార్యక్రమాన్ని పొందుపరిచిన ముఖ్యమంత్రి★ రైతు సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందన్నారు.అన్నదాత సుఖీభవతో రైతులకు భారీ ఆర్థిక సహాయంఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు "అన్నదాత సుఖీభవ" పథకం ద్వారా రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో సుమారు రూ.6,309 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఇప్పుడు మూడో విడత నిధులను పీఎం కిసాన్ నిధులతో కలిపి ప్రతి రైతు ఖాతాలో రూ.6,000 జమ చేస్తున్నామని వెల్లడించారు.ఏడాదికి రూ.20,000 ఆర్థిక సాయంకేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద ఏడాదికి రూ.6,000 ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం "అన్నదాత సుఖీభవ" కింద రూ.14,000 అందిస్తోందన్నారు. దీంతో ప్రతి రైతుకు ఏడాదికి మొత్తం రూ.20,000 ఆర్థిక సాయం అందుతోందని తెలిపారు. ఈ సాయం మూడు విడతల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది రైతులకు లబ్ధిరాష్ట్రవ్యాప్తంగా సుమారు 46,85,838 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని ఎమ్మెల్యే వెల్లడించారు.జిల్లాలో పీఎం కిసాన్ కిందరూ.2 వేల చొప్పున.. రూ. 33.51 కోట్లు విడుదల కానున్నాయి. అలాగే అన్న దాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.4 వేల చొప్పున 2,05,753 మంది రైతులకు 5.82.30 కోట్లు విడుదల చేయనుంది. మొత్తం రూ.115. 81 కోట్ల మేర రైతులకు లబ్ధి జరగనుందని అనంతరం మెగా చెక్కును రైతులకు పంపిణీ చేశారు.

# ఎన్నో జన్మల పుణ్యఫలంతోనే వైదిక విద్యను అభ్యసించే అవకాశం





- శృంగేరీ శారదా పీఠం ఉత్తరాధికారి విధుశేఖర భారతి స్వామీజీ

తిరుమల, మార్చి 13,మనం న్యూస్:

ఎన్నో జన్మల్లో పుణ్యం చేసుకుంటేగానీ వైదిక విద్యను అభ్యసించే అవకాశం కలగదని శ్రీ శృంగేరీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ విధుశేఖర భారతి స్వామీజీ తెలియజేశారు. తిరుమలలోని ధర్మగిరి వద్ద ఉన్న శ్రీవేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠంలో ఆరు రోజుల పాటు నిర్వహించిన 29వ శ్రీవేంకటేశ్వర వేద శాస్త్ర ఆగమ విద్వత్ సదస్సులో చివరిరోజైన శుక్రవారం సమాపనోత్సవానికి (విజయోత్సవానికి) విశిష్ట అతిథిగా ఆయన విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన వేద విద్యార్థులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేస్తూ ధర్మమే సమస్త ప్రపంచానికి ఆధారమని, వైదికమార్గం ద్వారానే ప్రపంచ శ్రేయస్సు లభిస్తుందని చెప్పారు. పరమ పవిత్రమైన తిరుమలక్షేత్రంలో ఉన్న వేద విజ్ఞాన పీఠం ప్రాచీన కాలం నుండి వేద, శాస్త్ర, ఆగమ విద్యలకు సంజీవనిగా నిలుస్తోందన్నారు.వైదిక విద్య చాలా ఉత్కృష్టమైన విద్య అని, అన్ని ప్రమాణాల్లో వేదాలే సర్వ శ్రేష్టమైనవి అని తెలిపారు. వైదిక విద్యకు ఆచారం, సాంప్రదాయమే ముఖ్యమని చెప్పారు. వైదిక విద్యను అభ్యసించిన వారిని సమాజం మొత్తం గౌరవించాలని తెలియజేశారు.అనంతరం ఆయన పరీక్షల్లో ఉత్తీర్ణులైన 313 మంది విద్యార్థులను సన్మానించి విజయ పత్రికలను ప్రదానం చేశారు.కాగా వేద, శాస్త్ర, ఆగమాల్లోని 37 విభాగాల్లో దేశవ్యాప్తంగా 412 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 313 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 202 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులవ్వగా, 111 మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

ఈ కార్యక్రమంలో వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రహ్మణ్య అవధాని, ఇతర పండితులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవండి

- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- విద్యార్థులకు ఎగ్జామ్ కిట్, భోజనం ప్లేట్లు పంపిణీ

(గుడిపాల చిత్తూరు,మార్చ్13,మనం న్యూస్): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గుడిపాల మండలం నరహరి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సాయంత్రం జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సాయం చేస్తుండడం అభినందించదగ్గ విషయం అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా ఎగ్జామ్ కిట్ పంపిణీ చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి చంద్రశేఖర్ నాయుడు అందించిన భోజనం ప్లేట్లను పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ హరి, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు సుబ్బ నాయుడు, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు, నగర అధ్యక్షుడు నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## కవయిత్రి మొల్ల జయంతిని రాష్ట్ర పర్వదినంగా పరిగణించిన ప్రభుత్వం

- కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

చిత్తూరు:తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్ల (మొల్లమాంబ) జయంతిని, మొదటి సారిగా.., మార్చి 13న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పర్వదినంగా..,అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం తెలుగు జాతికే గర్వకారణమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. తెలుగు సాహిత్యంలో మహిళా రచయిత్రుల కృషికి, ముఖ్యంగా ఆతుకూరి మొల్లమాంబకు ఘనమైన గుర్తింపు లభించిందన్నారు.రామాయణాన్ని తెలుగులో రచించిన మొల్లమాంబకు నివాళిగా, ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన కూటమి ప్రభుత్వానికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.మొల్లమాంబ రచించిన 'మొల్ల రామాయణం' ప్రపంచ ప్రసిద్ధి చెందిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు శుక్రవారం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు.2023లో జీవో నంబర్ 99 విడుదల విషయాన్ని గుర్తు చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..,కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన మొల్ల తొలి తెలుగు శూద్ర కవయిత్రిగా.., ఆది కవయిత్రిగా కూటమి ప్రభుత్వం కొనియాడుతూ..,తెలుగు సాహిత్యంలో మహిళా రచయిత్రి మొల్ల కృషికి గుర్తింపునిస్తూ..., ఆమె జయంతిని రాష్ట్ర పర్వదినంగా జరపాలని పరిగణించడం,ఆమెకిచ్చే ఘనమైన నివాళి అని కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధిని కొనియాడారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.



## పిజిఆర్ఎస్కు తప్పుడు నివేదికలతో సరి!

పిచ్చాటూరు : అడవి కొడియంబేడు.పిజిఆర్ఎస్ లో భూ సమస్యలు పరిష్కారం కోరుతూ లబ్ధిదారులు ఇచ్చిన అర్జీలకు స్థానిక అధికారులు తప్పుడు నివేదికలు ఇచ్చి సమస్య పరిష్కరించేసినట్లు చేతులు దులుపుకోవడం అర్జీదారులకు తీరని శాపంగా మారింది. వివరాల్లోకి వెళితే మండలంలోని అడవికోడిఎంబేడు గ్రామానికి చెందిన వృద్ధురాలు దమయంతి వ్యవసాయ పొలానికి పోవడానికి దారి లేకుండా అక్రమంగా గ్రామత్తంలో డేవిడ్ రాజ్ అనునతను ప్రహరీ నిర్మించాడు. ఆ ప్రహరీని తొలగించి దారి ఏర్పాటు చేయాలంటూ ఆర్డీవో కి పిజిఆర్ఎస్లో దమయంతి అర్జి ఉంచుకున్నారు. అర్జీ దారుకు దారి ఏర్పాటు చేసి న్యాయం చేయాలంటూ స్థానిక అధికారులకు ఆర్డీవో నుండి ఆదేశాలు రావడంతో ఆక్రమణదారుడు నుండి ముడుపులు అందుకున్న అధికారులు చేసేది లేక నామమాత్రంగా వీఆర్వో వీఆర్ఏలను సంఘటన స్థలానికి పంపి గోడను పూల్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు గడ్డపార చేత పట్టుకొని ఫోటోలకు ఫోజులిచ్చి చేతులు దుడుక్కున్నారు. అయితే ఆర్డీవోకు పిజిఆర్ఎస్ అర్జీకి రిప్లై గా గోడను కూల్చి దారిని ఏర్పాటు చేసినట్లు తప్పుడు నివేదికను అందించారు. దీంతో అవాక్కైన అర్జీ గారు జరిగిన సంఘటనను ఆర్డీవోకు వాట్సప్ ద్వారా సమాచారం అందించారు. గత కొన్ని నెలలుగా దారి కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న వృద్ధురాలి మనోవేదనకు స్పందించిన గ్రామస్తులు ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆగ్రహాన్ని వ్యక్తపరుస్తున్నారు.

# చారాలు ఉన్నత పాఠశాలలో అంతర్గత దినోత్సవం ఘన ఘన నిర్వహించారు.



చౌడేపల్లి మార్చ్ 12 మనం న్యూస్: ఈరోజు చారాల ఉన్నత పాఠశాలలో.. పాఠశాల అంతర్గత పోటీల దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా శ్రీ వేలూరు గిరినాథ్ ప్రకాష్ గారు చారాల కురపల్లి గ్రామ వాస్తవ్యులు, సి నవీన్ బాబు గారు చుక్కావారి పల్లి గ్రామస్తులు వారి యొక్క క్రీడా ఆశీస్సులతో పాఠశాల పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహించడం, బహుమతులు ప్రధానం చేయడం మరియు పిల్లల చేత మార్చ్ ఫాస్ట్ చేపించడం, కొన్ని రీథెమిక్ యాక్టివిటీస్ నిర్వహించడం జరిగిందని ఆ పాఠశాల పి.ఈ.టి శ్రీ ఆర్ రాజేంద్ర బాబు తెలియజేశారు ఈ కార్యక్రమం అంతా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నారాయణ సార్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి చాలా చక్కగా నిర్వహించారు.విశిష్ట అతిథి మాట్లాడుతూ వ్యక్తి వికాసానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని కాబట్టి పిల్లలుగా ఉన్నప్పుడు నుండి క్రీడల్లో బాగా పాల్గొనాలని తెలియజేశారు అలాగే చారాల పాఠశాలలో మినీ ఇండోర్ స్టేడియం నిర్మించి ఇస్తానని సభా పూర్వకంగా ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు విశిష్ట అతిథి అయినటువంటి శ్రీ వేలూరి గిరినాథ్ ప్రకాష్ గారు హామీ ఇవ్వడం జరిగింది ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రిటైర్డ్ హెడ్మాస్టర్ నారాయణ సార్ గారు, రిటైర్డ్ జిల్లా కబాడీ కార్యదర్శి టి రామచంద్ర సార్ గారు, రిటైర్డ్ జిల్లా పీడీ,పి.ఈ.టి ప్రెసిడెంట్ టి వెంకటేష్ గారు వారు క్రీడాకారులకు వారి యొక్క అమూల్యమైనటువంటి సందేశాన్ని ఇచ్చారు. పాఠశాలకు ఇండోర్ స్టేడియం నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చినటువంటి గిరినాథ్ ప్రకాష్ సార్ గారికి పాఠశాల పి.ఈ.టి, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమం అంతా కూడా తెలుగు ఉపాధ్యాయులు అయినటువంటి శ్రీ సాదేవాయ సార్ గారి యొక్క యాంకరింగ్ తో అద్భుతంగా నిర్వహించడం జరిగింది

# ఆరోగ్య సంరక్షణ కోసం ఆయుష్ సేవలు: డాక్టర్ శైలజ.



పీలేరు మార్చి 13 మనం న్యూస్: ఆయుష్ మందులు మాత్రలు తీసుకోవడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవని ఏ వయసు వారు అయినాబేసుగ్గా ఈ ఆయుష్ మెడిసిన్ వాడవచ్చని యోగా ప్రకృతి వైద్యంయునాని సిద్ద సోవా హోమియోపతి వంటి సాంప్రదాయ సమగ్ర భారతీయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను ప్రోత్సహిస్తుందని ఆధునిక వైద్యంతో అనుసంధానించబడిందని ఆయుర్వేదం యోగా ప్రకృతి వైద్యం యునాని సిద్ధ సోవా రిగ్పా లాంటి వైద్యాలను ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా సులభ తరంగా క్షేమంగా వాడవచ్చునని తెలిపారు.పీలేరు మండలం రేగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ శైలజ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు మనోహర్ శివప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ పరికరాలు కోసం అర్హులైన దివ్యాంగుల ఎంపిక: ఎంపీడీఓ గిడ్డయ్య

- దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటూ వెల్లడి





చిన్నగొట్టిగల్లు మార్చి 13మనం న్యూస్: త్రిమ పరికరాలు కోసం అర్హులైన దివ్యాంగులను ఎంపిక చేస్తున్నట్లు ఎంపీడీఓ గిడ్డయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఎంపీడీఓ గిడ్డయ్య మాట్లాడుతూ భారత ప్రభుత్వం వారి సౌజన్యంతో కృత్రిమ అవయవాలు తయారీ సంస్థ కాన్పూర్ వారు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల కొరకు సహాయ పరికరాలును అందించడానికి గుర్తింపు శిబిరమును నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. 15-03-2026వ తారీకు ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు చిన్నగొట్టిగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించబడునని తెలిపారు . దివ్యాంగులను పరీక్షించి సహాయ పరికరముల కొరకు ఎంపిక చేసేందుకు ఈ శిబిరమును ఏర్పాటు చేయడమైనది. చేతి కర్రలు, వాకర్లు, మూడు కాళ్ల చేతి కర్రలు, నాలుగు కాళ్ల చేతి కర్రలు, చంక కర్రలు, వీలు చైర్లు, చెవి వెనుక ధరించే వినికిడి యంత్రాలు, బ్యాటరీ డ్రై సైకిల్, మూడు చక్రాల సైకిళ్లు, రో లెటర్స్, ఎం ఎస్ కిట్స్, అందుల చేతివాచీ, అందుల చేతి కర్రలు, వాయిస్ ఫోన్, ఎల్ బ్రోకెస్ కృత్రిమ అవయవములు మొదలగు వివిధ రకములైన ఉపకరణముల కొరకు గుర్తింపు శిబిరము నిర్వహించబడునన్నారు

# సంక్రాంతి పల్లి గ్రామపంచాయతీ నందు ఉపాధి వేతన దారులకు అవగాహన కార్యక్రమం.





బంగారుపాలెం మార్చి12. మనం న్యూస్: బంగారుపాళ్యం మండలం సంక్రాంతి పల్లి గ్రామపంచాయతీ నందు శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను వి బి జి రామ్ జి గా పేరు మార్చడం జరిగినది. దీనిపై ఉపాధి వేతన దారులకు అవగాహన కార్యక్రమం క్షేత్రస్థాయిలో ఫీడర్ ఛానెల్ వర్క్ దగ్గర ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధనపు పథక సంచాలకులు మల్లికార్జున జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుండి రావడం జరిగింది. ఉపాధి ( వి బి జి రామ్ జి )సిబ్బందికి కొన్ని హెచ్చరికలు చేయడం జరిగింది. ప్రతి పంచాయతీ నందు జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సీజన్ నందు అందరికీ పని కల్పించాలని, దీనిపై అధికారులు కూలీలచే ప్రతిజ్ఞ చేయించారు.100 రోజుల నుండి 125 రోజుల వరకు కేంద్ర ప్రభుత్వం ( వి బి జి రామ్ జి )లో పెంచింది.పంచాయతీ అభివృద్ధిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 60% వేతనాలు 40% మెటీరియల్ రూపంలో మనకు బడ్జెట్ కేటాయించడం జరిగింది. కావున అందరూ( వి బి జి రామ్ జి) ఈ యొక్క పథకాన్ని రైతులు ,ఉపాధి వేతన దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కూలీలు, అధికారులు, మండల ఏపీవో దినకర్ పాల్గొన్నారు.

# తిరుపతి నగర రూపురేఖల మార్పుకు శ్రీకారం చుట్టాం

- చారిత్రక తిరుపతి నగరానికి తొలి మేయర్ కావడం నాకు లభించిన అరుదైన గౌరవం.



రుపతి మార్చి 13 మనం న్యూస్:తిరుపతి నగరపాలక సంస్థ చివరి కౌన్సిల్ సమావేశం ప్రారంభ ఉపన్యాసంలో మేయర్ డాక్టర్ శిరీష భావోద్వేగం.తిరుపతి నగర రూపురేఖలను మార్చేందుకు బలమైన పునాదులతో శ్రీకారం చుట్టాం.. మా ఐదు సంవత్సరాల పాలనలో తీసుకున్న నిర్ణయాలే తిరుపతి గ్రేటర్ నగరంగా మారడానికి అడుగులు పడుతున్నాయని.. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అన్నారు.. నగరపాలక సంస్థ ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో మేయర్ చివరి ప్రసంగం చేశారు.. మేయర్ డాక్టర్ శిరీష తన ప్రారంభ ప్రసంగంలో.....ఆధ్యాత్మిక కేంద్రం శ్రీవారి పాదాల చెంత నెలకొన్న తిరుపతి నగరానికి ప్రజాప్రతినిధులుగా పనిచేయడం మనందరి అదృష్టం.. దాదాపు ఐదు లక్షల మంది తిరుపతి నగర ప్రజలలో మనకు మాత్రమే లభించిన అరుదైన గౌరవం.ఐదు సంవత్సరాల మన పాలనలో అనేక తీపి గుర్తులు, మరిచిపోలేని అనుభూతులు మన కళ్ళ ముందు మెదలాడుతున్నాయి. ఈ ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో వాటిని అందరూ నెమరువేసుకుందాం. ఈ సమావేశాలు సాధారణ సమావేశాలకు భిన్నమైనవి. నేను ఒక్క విషయాన్ని ఆత్మవిశ్వాసంతో చెప్పగలను ఎన్ని పరిమితులు ఉన్నా మనల్ని ఎన్నుకున్న ప్రజల ముందు మేము మీ కార్పొరేటర్లు అని చెప్పగలిగే స్థాయిలో మన పనితీరు ఉన్నదని. ఈ కౌన్సిల్ లో రాజకీయాలకు కొత్త అయిన నా లాంటి వాళ్ళు, విశేష అనుభవం ఉన్న పెద్దలు ఉన్నారు.. చిన్నా పెద్దా అన్న బేధ భావం లేకుండా అందరూ కలిసి పనిచేశాము. మనం తీర్మానం చేసినట్లు గ్రేటర్ తిరుపతి గా మారితే మనకు చరిత్రలో ఎవరికి దక్కని మరో గౌరవం కూడా దక్కుతుంది. తిరుపతి నగర పాలక సంస్థకు మొదటి చివరి కార్పొరేటర్లు, మరియు మొదటి చివరి మేయర్ గా నేను నిలిచిపోతాం.. ఎందుకంటే మున్సిపాలిటీకి ఎందరో చైర్మన్లు గా పనిచేశారు.. కానీ నగర పాలక సంస్థ ఏర్పడిన తర్వాత మనదే మొదటి కౌన్సిల్.. గ్రేటర్ గా మారితే గ్రేటర్ నగరం అవుతుంది.. అప్పుడు మన కౌన్సిల్ మొదటిది , చివరిది అవుతుంది.. మనం ఏమి చేశాము అంటే తిరుపతి నగర రూపురేఖలు మార్చే ప్రయత్నం చేశాము. మన నగర పరిధిలో ఇప్పటివరకు పనిచేసిన కౌన్సిల్ లు అంతర్గత అభివృద్ధి, ప్రజల రోజువారి అవసరాలపై దృష్టి పెడితే మనం తిరుపతి రూపురేఖలు మార్చే ప్రయత్నం చేశాము. తిరుపతి నగరంలో చిన్న రోడ్డు విస్తరణ చేయాలనే ఆలోచన కూడా సాధ్యం కాని రోజులు నుంచి కీలకమైన కూడళ్లలో విస్తరణ పూర్తి చేయడం ద్వారా నగర పౌరుల ప్రయాణాన్ని సులభతరం చేసాము. కొర్లగుంట సర్కిల్, గంగమ్మ గుడి సర్కిల్,బాలాజీ కాలనీ కూడలి, ఏం.ఆర్.పల్లి కూడలి వద్ద నిలుచుని ఇది మేము చేశామని గర్వంగా చెప్పుకునే విధంగా మనం అభివృద్ధి చేశాము. తిరుపతి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ రోడ్డుల నిర్మాణం ఒక సాహసం.. నేడు ఆ రోడ్లు తిరుపతి భవిష్యత్తుకు సూచికగా నిలబడుతున్నాయి . ఇంత అభివృద్ధి చేయగలిగాము అంటే నాటి శాసన సభ్యులు కరుణాకర్ రెడ్డి గారి సహకారం.. మన సహచర ఉప మేయర్ గా పనిచేసిన అభినయ్ రెడ్డి గారి ప్రతిపాదనలు కీలకం అని చెప్పడం బాధ్యతగా భావిస్తున్నాను.

క్తిగతంగా నేను అనేక సంవత్సరాల పాటు ఒక సాధారణ భక్తురాలిగా తిరుపతిలో గంగమ్మ ఆలయానికి వెళ్ళేదాన్ని దర్శనానికి, మొక్కులు తీర్చుకోవడానికి ఎంత ఇబ్బంది పడ్డానో ఒక భక్తురాలుగా నాకు తెలుసు. నేడు ఆలయ ప్రాంత డివిజన్ కార్పొరేటర్ గా నగర మేయర్ గా నాకు సంతృప్తి నిచ్చింది ఏమిటి అంటే నేడు ఆలయం ఎంతో అభివృద్ధి చెందింది. ఆలయ పరిసర ప్రాంతాలు సౌకర్యంగా మారాయి. గంగమ్మ ఆలయ అభివృద్ధి మన హయాంలో కొత్త రూపు వచ్చింది.. కబడ్డీ పోటీలు, కచ్చీఫ్ ఆడిటోరియం ఇలా మనం అభివృద్ధి పనులు చేయడం మనందరం సంతోషించే అంశం. క్లిష్ట సమయంలో కార్పొరేటర్లు ఆదర్శంగా నిలిచారు.. కరోనా సమయంలో కుటుంబ సభ్యులు కూడా దహన క్రియలకు దూరంగా ఉండే భయానక పరిస్థితులలో మన కార్పొరేటర్లు చేసిన సాహసం దేశానికే ఆదర్శంగా నిలిచింది. సేవా కార్యక్రమాల నిర్వహణలో మన కార్పొరేటర్లు గొప్ప పాత్ర పోషించారు. వరదలు వచ్చిన సమయంలో ప్రజలకు అండగా నిలబడిన తీరు ప్రశంసనీయం. ప్రతి ఒక్కరు మనసు ఇప్పి మాట్లాడుకుందాం... ఈ కౌన్సిల్ మనల్ని మనం ఆవిష్కరించుకునే సమావేశం మనకు అవకాశం ఇచ్చిన వారి గురించి, మనం చేసిన మంచిని గురించి మాట్లాడుకోవడానికి ఇది సరైన సమయం అని నమ్ముతున్నాను.నేను డాక్టర్ గా ప్రజా జీవితంలో చాలా కాలం నుంచి ఉన్నాను.. కానీ రాజకీయంగా ప్రజా జీవితంలో పొందిన సంతృప్తి చాలా గొప్పది.. అందుకే రాజకీయాలు అంటే నాకు గౌరవం వచ్చింది.. అన్ని రంగాల్లో కన్నా రాజకీయ రంగంలోనే సమాజానికి గొప్పగా సేవ చేయవచ్చు అని ఈ స్వల్ప రాజకీయ అనుభవం నాకు నేర్పింది. ఇక్కడ ఉన్న వారు అందరూ గొప్ప వారే ఎవరికి.. ఎవరూ తీసిపోరు.. మేయర్ కావడం నాకు లభించిన అరుదైన గౌరవం.. నన్ను మేయర్ గా ఈ స్థానంలో కూర్చోబెట్టిన తిరుపతి నగర ప్రజలకు , కార్పొరేటర్ల కు ప్రత్యేక కృతజ్ఞతలు.. మీ అందరి సహకారం, ప్రేమ, అభిమానం ఎప్పటికీ మరిచిపోను.. రాజకీయాలకు నేను కొత్త అయినా మీరు నన్ను గౌరవించారు, సహకరించారు. అందుకే ఐదు సంవత్సరాల నా కాలాన్ని విజయవంతంగా పూర్తి చేయగలిగాను.. నేను మీకు ఏమి ఇవ్వకపోవచ్చు కానీ మేము మేయర్ గా ఎన్నుకున్న శిరీష పద్ధతిగా ఉన్నది అని మీరు చెప్పుకునే విధంగా ఉన్నాను అని చెప్పగలను.

# పాకాల పంచాయతీలో స్వచ్ఛ రథం ప్రారంభోత్సవం

- స్వచ్ఛ రథం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.
- ముందుగా పాకాల పట్టణంకు విచ్చేసిన ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికిన మండల స్థాయి అధికారులు,కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు.
- ప్లాస్టిక్ ను నిషేధిద్దాం..... స్వర్ణ పాకాల, స్వర్ణ ఆంధ్రాను కాపాడుదాం.
- ఇంటి వద్ద వేస్ట్ పరికరాలను ప్రభుత్వానికి అంజేస్తే ఇంటివి అవసర పడే వస్తువులను ప్రభుత్వం ప్రజలకు అందిస్తుంది అని ఎమ్మెల్యే పులివర్తి నాని .



పాకాల,మార్చి 13,మనం న్యూస్ :పాకాల మండలం పాకాల పంచాయతీలో స్వర్ణ ఆంధ్రా.... స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథం ప్రారంభోత్సవం. స్వచ్ఛ రథం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.ముందుగా పాకాల పంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికిన మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం"స్వర్ణ ఆంధ్రా....స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుని చ్చారు."స్వర్ణ ఆంధ్రా....స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమం అన్ని వర్గాల వారు మండలంలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు తదితర విభాగాలలో అంకిత భావంతో ప్రతి ఒక్కరు పాల్గొని "స్వర్ణ ఆంధ్రా....స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని . దానిలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ప్రజల వద్ద ప్రతిజ్ఞ చేయించి స్వర్ణ ఆంధ్రా....స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో స్వర్ణ రథం మండల స్థాయి, పంచాయతీ సిబ్బంది, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని .ప్లాస్టిక్ నివారణ చర్యలు భాగంగా పాకాల పంచాయతీలో ప్రతి ఇంటి వద్ద ప్లాస్టిక్ వస్తువులను సేకరించి... వాటి స్థానంలో ఇంటికి సరిపడే వస్తువులను పంపిణీ చేస్తున్న కూటమి ప్రభుత్వం. ప్లాస్టిక్ వల్ల క్యాన్సర్ అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఉష్ణోగ్రతల నుండి పంటల సంరక్షణ కు రైతులకు కేవీకే వారి సూచనలు.



కలికిరి మార్చి 13 మనం న్యూస్ :అన్నమయ్య, కర్నూలు, కడప, అనంతపురం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, మార్కాపురం, శ్రీకాకుళం జిల్లాల్లో మార్చి నెల నుండి జూన్ వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయన్న భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో అన్నమయ్య జిల్లా రైతులు పంటల సంరక్షణ కు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డాక్టర్ కే.మంజుల రైతులకు పలు సూచనలు చేశారు. పంటలకు నీటి తడులు ఉదయం లేదా సాయంత్రం సమయంలో ఇవ్వడం చాలా మంచిదని తెలిపారు. నీటి వసతిని బట్టి పంటలలో తడి బాగా ఉండేటట్టు చూడాలని కోరారు. నీరు స్ప్రింక్లర్ ద్వారా కానీ, రైన్ పైపుల ద్వారా కానీ అందించే విధానం ఈ అధిక ఉష్ణోగ్రత పరిస్థితులలో మంచిగా అనుకూలమని పేర్కొన్నారు. ఈ విధానం తో నీరు చెట్ల మీద చిలకరింపుగా పడుతుందని అన్నారు. పొలంలో గడ్డి, పంట వ్యర్థాలను మళ్లీ పంటలలోనే పరిస్తే నీరు ఆవిరి అవడం తగ్గుతుందని తెలిపారు.సేంద్రీయ ఎరువులైన చివికిన పశువుల ఎరువు, వర్మీ కంపోస్ట్ ఉపయోగించడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని అన్నారు, సమస్యాత్మక కలుపు మొక్కైన పార్థీనియం (ముక్కు పూల) చెట్లను పొలంలోను, గట్ల మీద లేకుండా చూసుకోవాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతల వలన వివిధ పంటలను రసం పీల్చుపురుగులైన పచ్చ దోమ, పేను, తామర పురుగులు, తెల్ల దోమ, మైట్ మొదలగునవి ప్రభలే అవకాశం ఉన్నందున వేప సంబంధిత మందులను (వేప కొమ్మల ద్రావణం లేదా వేప నూనె 10,000 పి పి యం 1 మి. లీ / లీ ) 20 రోజులకు ఒకసారి పిచికారీ చేయాలని కోరారు. వేప చెక్కను తోట పంటలకు వేసుకుంటే మంచిది. వివిధ పంటలలో రసం పీల్చే పురుగులకు పసుపు రంగు, నీలిరంగు జిగురు అట్టలను ఎకరాకి 20 నుంచి 30 వరకు అమర్చాలని తెలిపారు. వరికి జీవన ఎరువైన అజోల్లా ఎకరాకు 8 నుంచి 10 కేజీలు చొప్పున చెల్లితే ఇది పొలం అంతా అల్లుకొని వాతావరణం లోని నత్రజనిని పంటకు అందిస్తూ నీటి ఆవశ్యకతను కూడా తగ్గిస్తుందని తెలిపారు.

# ఎరువులతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు

- పార్లమెంట్లో ప్రశ్నించిన ఎంపీ గురుమూర్తి



తిరుపతి మార్చ్ 13 మనం న్యూస్ : రైతులు ఉపయోగిస్తున్న ఎరువులు, పురుగుమందుల నాణ్యత, కల్తీ, ఒకే రసాయన కూర్పుతో ఉన్న ఎరువులను భిన్న బ్రాండ్ పేర్లతో వివిధ ధరలకు విక్రయించడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో ప్రశ్నించారు. రైతులు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు పొందేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ఒకే రకమైన ఎరువులను వివిధ పేర్లతో అమ్ముతూ రైతులను గందరగోళానికి గురిచేసే వ్యాపార విధానాలను నియంత్రించే ప్రణాళికలు, అలాగే ఎరువుల నాణ్యతను పరీక్షించే ప్రయోగశాలలను రాష్ట్రాల వారీగా ఏర్పాటు, ఇందులో బాగంగా తిరుపతి జిల్లాలో ప్రత్యేకంగా ఒక ప్రయోగశాల ఏర్పాటు చేసే అవకాశముందా అని ఆయన ప్రశ్నించారు. ఎంపి గురుమూర్తి వేసిన ఆన్ స్టార్ ప్రశ్నకి కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. దేశంలో పురుగుమందుల తయారీ, దిగుమతి, నిల్వ, విక్రయాలు, వినియోగాన్ని 1968 పురుగుమందుల చట్టం, 1971 నిబంధనల ప్రకారం నియంత్రిస్తున్నామని తెలిపారు. రైతులకు భద్రతతో పాటు ప్రభావవంతమైన పురుగుమందులు అందుబాటులో ఉండేలా కేంద్ర పురుగు మందుల మండలి మరియు నమోదు కమిటీ పర్యవేక్షణలో అనుమతులు ఇస్తున్నట్టు చెప్పారు. అలాగే ఎరువుల నాణ్యతను నిర్ధారించేందుకు అవసరమైన ప్రమాణాలను పాటించకుండా ఎరువుల తయారీ లేదా విక్రయం చేయడం నిషేధమని, ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు 1985 ప్రకారం కఠిన నియంత్రణలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు.

రైతుల్లో గందరగోళం లేకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం "ఒక దేశం ఒక ఎరువు" విధానాన్ని అమలు చేస్తూ "భారత్" అనే ఒకే బ్రాండ్ పేరుతో యూరియా, డీఏపీ, పొటాష్, ఎన్‌పీకే వంటి ఎరువులను సరఫరా చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎరువుల నాణ్యతను పరీక్షించేందుకు మొత్తం 84 ప్రయోగశాలలు పనిచేస్తున్నాయని చెప్పారు. అందులో నాలుగు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఫరీదాబాద్, నవి ముంబై, చెన్నై, కల్యాణి నగరాల్లో ఉండగా, మిగతా 80 ప్రయోగశాలలు రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్నాయని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం, బాపట్ల, తాడేపల్లిగూడెం ప్రాంతాల్లో ఎరువుల నాణ్యత పరీక్ష కేంద్రాలు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు

మనం

Follow : @Manamnews

శనివారం 14 మార్చి 2026

## నేడు అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కల్యాణ మహోత్సవం...!

- సామంతురాలైన సతికి శ్రీమంతుడైన పతిగా శ్రీనివాసుడు కొలువుదీరే వేళ.....!
- అర్చన,తాంబూలాది,కైంకర్యాల నివేదనలతో పురుషుల్లో పురుషోత్తముడుగా మారిన వలసా రెడ్డి శివప్రసాద్ రెడ్డి



చిన్నగొట్టిగల్లు మార్చి 13 మనం న్యూస్: శేషాచల పర్వత శిఖరాగ్రాన... కోటి రత్న కాంతుల తేజోవంత మైన శ్రీనివాసుడు , అంతఃపురంలో నుంచి బయలుదేరిన పెళ్ళి కుమారుని వలె శ్రీదేవి భూదేవి సమ్మేతుడై శ్రీ మల్లయ్యప్ప స్వామిగా సకల జనులకు దర్శనమిస్తారు. ఉత్సవమూర్తులు సంపంగి ప్రదక్షణ లతో రంగన్నగారిగడ్డ పంచాయతీ కొల్లాపురమ్మ సన్నిధిలో ఉన్న కళ్యాణ మండపానికి తిరిగి వస్తున్నారు. సర్వజనులు క్షేమ స్థైర్య ధైర్యాలతో స్త్రీలు ఈ జన్మలోనే కాకుండా రాబోవు జన్మలో కూడా సుహాసినీలుగా ఉండాలనే మహా సంకల్పంతో తల పెట్టిన శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవ కార్యక్రమం, అర్చన తాంబూలాది కైంకర్యాల నివేదనలతో కన్యాదాతగా వలసారెడ్డి శివ ప్రసాద్ రెడ్డి సాంప్రదాయబద్ధంగా స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించి కళ్యాణ చక్రవర్తిగా శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవాన్ని జరిపించడం ఆనవాయితీ. కొల్లాపురమ్మ స న్నిధిని ధూప దీప నైవేద్యాలతో శోభాతీశయంగా అలంకరించి ఆనంద నిలయంగా మార్చారు. భక్తుల కన్నులకు కనువిందు చేసే శ్రీనివాసుని కళ్యాణం కమనీయం. అలాంటి సేవా భాగ్యం తో ప్రజాసేవే జీవిత పరమార్ధంగా భావించిన వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి పురుషుల్లో పురుషోత్తముడు గా కొనియాడబ డుతుండడం వారి జీవిత పరిమళానికే ఒక పరమార్ధం. ఆయన సౌశీల్యం సుసంపన్నం. శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవానికి తరలివచ్చే భక్తాదులకు అన్నదాన కార్యక్రమాలతో స్వామి దర్శన భాగ్యం కల్పించారు. శనివారం అనగా నేడు సాయంత్రం 5గంటలకు కొల్లాపూరమ్మ సన్నిధి ఏకంగా వైకుంఠాన్ని తలపించబోతు న్నది. తిరుపతి తిరుమల దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఉత్సవమూర్తుల ఊరేగింపు జరగబోవుచున్నది. యావన్మంది భక్తాదు లు స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు.

## దళిత ఉపాధ్యాయురాలిపై వివక్షతగదు. కులవివక్ష పోరాట సమితి హెచ్చరిక



శ్రీకాళహస్తి రూరల్, మార్చి13,మనం న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,పెద్ద కన్నలి నందు తెలుగు భాషా ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న శ్రీమతి ఈ మహాలక్ష్మి పై తోటి అగ్రవర్ణ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల చూపిస్తున్న కుల వివక్ష సహించేది లేదని కులవివక్ష పోరాట సమితి నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇటీవల పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల మధ్య వైరం గూర్చి విద్యార్థిని, విద్యార్థులు , ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులతో విడివిడిగా కలిసి సుదీర్ఘంగా చర్చించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా దళిత మహిళా ఉపాధ్యాయురాలు అయిన ఈ మహాలక్ష్మి పై భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర కుల వివక్షకు గురి చేస్తున్నటువంటి కార్యక్రమాల పట్ల మండిపడ్డారు. అసలు జరిగిన ఈ గొడవ అంతటికీ మూల కారణం అగ్రవర్ణాలు దళిత ఉపాధ్యాయులు పట్ల వ్యవహరిస్తున్న తీరే అని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు అవుతున్నప్పటికీ సమాజంలో ఇంకా కులవివక్ష పూర్తిగా రూపుమా పలేదని కుల రక్కసికి ఇంకా ఎంతమంది దళిత మహిళలు బలికావాలని ఆవేదన వెలిబుచ్చారు. విద్యాశాఖ అధికారులు త్వరితగతిన స్పందించి నిజానిజాలు తెలుసుకొని నిర్ధారణ చేసుకుని దళిత ఉపాధ్యాయురాలికి తగిన న్యాయం చేయాలని లేకుంటే దశల వారి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనామాలు గురవయ్య చారులత పులి శ్రీకాంత్ చందమామల కోటయ్య చందు తదితరులు పాల్గొన్నారు

## పెద్ద ఉప్పర పల్లెలో ఇఫ్తార్ విందు

- హాజరైన కూటమి నాయకులు



సోమల మార్చి13 మనం న్యూస్: పెద్ద ఉప్పరపల్లిలో రంజాన్ నెల ఉపవా సాలు పురస్కరించుకుని మైనార్టీ సోదరులకు మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ సర్పంచుల సంఘ అధ్యక్షులు యదు శేఖర్ నాయుడు మాజీ సర్పంచ్ బషీర్ అమీర్ జాన్ రవినాయుడు కోటీశ్వర నాయడు మరియు ద్వారకనాథ్ అమీన్ ధర్మతేజ అల్తాఫ్ ఖాదర్ తదితరులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు.



చౌడేపల్లి మార్చ్ 13 మనం న్యూస్: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎంఆర్సి భవనం వద్ద ఘనంగా వేడుకలను నిర్వహించారు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల సహకారంతో కార్యక్రమం జరిగింది మండల విద్యాశాఖ అధికారులు కేశవరెడ్డి మాట్లాడుతూ మహిళా విద్యాభివృద్ధి కోసం కృషిచేసి భారతదేశంలోని మొట్టమొదటి మహిపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని మహిళా ఉపాధ్యాయులకు తెలియచేసారు ఎంఈఓ 2 తిరుమలమ్మ మాట్లాడుతూ మహిళల పైన జరుగుతున్న దాడులను అణచివేయుటకు చట్టాలు ఇంకా కట్టిన తరం చేయాలని సమాజంలో ఎదురయ్యే సమస్యలను ప్రతిఘటించే స్థాయికి మహిళలు ఎదగాలని చెప్పారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు లింగమూర్తి, శ్రీనివాసులు మరియు వసంతమ్మ, సూర్య ప్రకాష్, వినోద్ కుమార్, గిరి మాట్లాడుతూ నేటి మహిళలు భూమి నుండి ఆకాశం వరకు అన్ని రంగాలలోనూ ముందున్నప్పటికి ఇంకా పూర్తిస్థాయిలో మహిళా సాధికారత సాధించాలని అందుకు అందరూ కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తిరుమలమ్మ , సీనియర్ మహిళా ఉపాధ్యాయిని స్వరూపారాణిని సత్కరించడమైనది ఈ కార్యక్రమంలో ఎస్టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లింగమూర్తి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సహదేవ, నాయకులు బాబు రమేష్, సుధాకర్ నాయుడు, మురళీమోహన్, నాగరత్నమ్మ, సుమిత్ర, స్రవంతి , గణేష్, కృష్ణవేణి, మురళి, జగన్నాథ రాజు, సబ్బీర్ అహమద్, అంజలి, శంకర ,రమేష్, తులసి రామ్ మరియు అధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## క్రమం తప్పకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలి. డిప్యూటీ ఎంపీడీవో గఫూర్.



చౌడేపల్లి మార్చ్ 13 మనం న్యూస్.: క్రమం తప్పకుండా పారిశుద చర్యలను చేపట్టాలని డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ అన్నారు చౌడేపల్లి మండలం దుర్గ సముద్రం గ్రామపంచాయతీ లో ఏస్ డబ్ల్యూ పిసి షెడ్ను తనిఖీ చేసి గ్రీన్ అంబాసి డర్లకు నిర్వహణ చేసే విధంగా తగు సూచనలు ఇవ్వడం జరిగినది. ప్రతిరోజు గ్రీన్ అంబాసిడర్లు ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త తీసుకొని వచ్చి షెడ్ నందు వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తగు సూచనలు ఇవ్వడం జరిగినది . దుర్గ సముద్రంలో ఉన్న ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో సమావేశమై ప్రతి ఒక్కరి ఇం టి నుండి తడి చెత్త పొడి చెత్తను గ్రీన్ అంబాసిడర్లు లకు అందజేయవలెను.గ్రీన్ అంబా సిడర్లు ప్రతి ఇంటి నుండి తీసుకొని రావలెనని వారికి సూచనలు ఇవ్వడం జరిగినది అలాగే వారి తల్లిదండ్రులను ఐవిఆర్ఎస్ కాల్స్ వచ్చినప్పుడు ఒకటి నొక్కండి అని వారికి తెలియజేయడమైనది.తర్వాత సచివాల యాన్ని సందర్శించి సచివాలయం సిబ్బందిని తగు సూచ నలు ఇచ్చి సచివాలయంలో ప్రతి పనిని సక్రమంగా నిర్వహించి అన్ని రికార్డు సక్రమముగా ఉంచుకోవాలని తగు సూచనలు ఇవ్వడం జరిగినది పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది సర్పంచు గ్రీన్ అంబాసిడర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## కాగతి పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన గువ్వల రమేష్ రెడ్డి.




మండలంలోని పంచాయతీ కేంద్రం కాకతి ప్రాథమికోన్నత పాఠశాలకు సంబంధించిన ప్రహరీ గోడ నిర్మాణానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి భూమి పూజ చేశారు గ్రామంలోని పాఠశాల చుట్టూ ప్రభుత్వం నుంచి రూ 15 లక్షలు మంజూర అయింది గతంలో పాఠశాల ఆవరణమునందు క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపణల మధ్య అప్పట్లో గువ్వల రమేష్ రెడ్డి ప్రహరీ గోడ నిర్మాణానికి హామీ ఇచ్చారు దీంతో పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి అదేవిధంగా జిల్లా కలెక్టర్ ను ఆయన సంప్రదించి ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు తెచ్చారు మాట నిలుపుకున్న గువ్వల రమేష్ రెడ్డికి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి జిల్లా కలెక్టర్లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ప్రజలకు అవసరమయ్యే ఎలాంటి పనులనైనా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని దేశం సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## రైతులకు అండగా అన్నదాత సుఖీభవ.



బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 13,మనం న్యూస్. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ రైతులకు అండగా ఉందని టీడీపీ మండల అధ్యక్షులు సుధాకర్ నాయుడు అన్నారు. శుక్రవారం కాటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం లో చైర్మన్ భాస్కర్ యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమం కు ముఖ్య అతిధిగా పాల్గొన్న సుధాకర్ నాయుడు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కింద మండలం లోని 4714 మంది రైతులకు లబ్ది చేకూరిందన్నారు.ప్రభుత్వం మొదటి విడతగా రూ, 2.74 కోట్లు,రెండవ విడతగా రూ, 2.74 కోట్లు విడుదల కాగా మూడవ విడత రూ2.74 కోట్లు విడుదల చేసిందన్నారు. భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల అభివృద్ధి కోసం సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ కింద నగదును రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమం లో నాయకులు సుందరయ్య, రమేష్ బాబు, మునిరజా, రామ్మూర్తి, రైతులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పక్కడ్బందీగా నిర్వహించాలి: ఎంఇఓ బాబ్జి



పాకాల, మార్చి 13,మనం న్యూస్ :సోమవారం నుండి జరిగే 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఫగడ్బందీగా నిర్వహించాలని పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు. ఆయన శుక్రవారం యమ్.ఆర్.సి.నందు పరీక్షలకు సంబంధించిన చీఫ్ సూపర్ డెంట్స్,డిపార్ట్ మెంటల్ ఆఫీసర్స్ మరియు ఇన్విజిలేటర్స్ లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరీక్షల కోసం అమరావతి నుంచి నేరుగా మీ యొక్క వ్యక్తిగత లాగిన్ కి ఆర్డర్ కాపీలు రావడం జరిగిందని కావున చాలా జాగ్రత్తగా డ్యూటీ చేయాలని కోరారు. పరీక్షలు జరిగే సమయంలో ప్రైవేటు వ్యక్తులు గానీ, సమాజాన్ని గానీ ప్రమేయం లేకుండా చూసుకోవాలని అన్నారు.ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని కోరారు.యమ్.ఈ.ఓ.2 లింగయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిబద్ధతతో డ్యూటీ చేస్తే ఈ ఎక్సమ్ సెంటర్ కి ,మండలానికి మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని కోరారు. ప్రతి విద్యార్థికి హాల్ టికెట్స్ ఇది వరకే వారికి అందిందని ,ఇంకా ఎవరికైనా చేరకుంటే సంబంధిత ప్రధానోపాధ్యాయులు చేర్చాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో చీఫ్ సూపర్ డెంట్స్ సుమతమ్మ,లీలావతి, డిపార్ట్ మెంట్ ఆఫీసర్స్ జ్యోతి వెంటరత్నం, రెడ్డి సుశీల పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు పకటిబందీగా నిర్వహించాలి ఎంఈఓ నాగేశ్వరావు

- విద్యార్థులు వేలకు వచ్చి పరీక్షలు సక్రముగా రాయాలి

బంగారుపాళ్యం మార్చి 13 మనం న్యూస్ సోమవారం నుండి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పగడ్బందీగా నిర్మించాలని బంగారుపాలి మండలం ఎంఈఓ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ మండలంలోని బంగారుపాళ్యం హై స్కూల్. గుండ్ల కటమించి హై స్కూల్. సెంటిమేరి. ఆర్కే మోడల్ స్కూల్. పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రభుత్వం ఆదేశాల మేరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమరావతి నుంచి నేరుగా మీ యొక్క వ్యక్తిగత లాగిన్ కి అర్ధంకాపీలు రావడం జరిగింది కావున చాలా జాగ్రత్తగా పరీక్షలు రాయాలని తెలిపారు. 10వ తరగతి పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రు లకు ఉపాధ్యాయులకు మంచి మార్కులు తెచ్చి విధంగా చూడగానే అన్నారు.

## తపస్య పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




కలికిరి మార్చి 13 మనం న్యూస్ : కలికిరి రెడ్డివారి పల్లి నందు గల తపస్య పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు మరియు వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఉత్సాహభరితంగా పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రామాంజులు నాయుడు క్యాంపస్ ఇంచార్జ్ ఎం శివప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు నాటికలు మరియు వివిధ వినోదాత్మక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకు న్నాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పదవ తరగతి తరువాత విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న జ్ఞానం విలువలను జీవితంలో ఆచరించి ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి సాయి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ ఎం శ్రీనివాసులు సహస్రాస్ విజ్ఞాన్ కాలేజ్ చైర్మన్ జి ధనుంజయ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి ప్రేమలత మరియు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఏఐ సహకారంతో ఫార్మసీ రంగంలో మెరుగైన ఫలితాలు


- సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి పెట్టండి: డాక్టర్ ఎం నిరంజన్ బాబు




రామచంద్రాపురం: ఫార్మసీరంగంలో ఏఐ సహకారంతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని జార్ఖండ్ ఉష ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్ నాగరాజన్ అన్నారు. శుక్రవారం మండలంలోని, వెంకట్రామాపురంలో వున్న సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు ఫార్మసీ రంగంలో ఆధునిక సాంకేతిక సహాయంతో ఉత్తమ ఫలితాలు సాధించటానికి రెండు రోజుల అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ నాగరాజన్ మాట్లాడుతూ నిత్యం నూతన ఆవిష్కరణల కోసం కృషి చేస్తున్న ఫార్మసీ రంగానికి ఏఐ టెక్నాలజీ,3డి ప్రింటింగ్ మరియు నాణ్యత హామీని ఏకైకృతం చేయటం వలన ఆశాజనకమైన ఫలితం అందుతుందన్నారు. ఔషధాల తయారీలో ఏఐ టెక్నాలజీ ని ఎంతవరకు ఉపయోగించు కోవచ్చు వివరించారు. వ్యక్తిగతికరించిన ఔషధాల తయారీలో 3డి ప్రింటింగ్ ఎంతవరకు ఉపయోగపడుతుందో తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం నిరంజన్ బాబు మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో ఆధునిక సాంకేతికతతో అనుసంధానం ఏమేరకు ఫలితాలను ఇస్తుందో విద్యార్థులు పరిశోధ కులు పారిశ్రామిక నిపుణులు తమ భావాలను ఒకరితో ఒకరు ఈ సదస్సు ద్వారా పంచుకోవచ్చని తెలిపారు. సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు ఎప్పటికప్పుడు ఫార్మసీ నూతన ఆవిష్కరణలకు ఆధునిక సాంకేతికతను జోడించడానికి కృషి జరుగుతున్నదని వివరించారు.ఈ క్రమంలోనే ప్రత్యేక నిపుణులు డాక్టర్ శ్రీరామ విజయ్ కుమార్, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మయ్య తదితరులు ఫార్మసీ రంగానికి ఏఐ మరియు 3డి ప్రింటింగ్ ఏకీకృతం చేయడం వల్ల జరిగే పరిణామాలను ఈ సదస్సు లో చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఫార్మసీ విద్యార్థిని,విద్యా ర్థులు,అధ్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పథకాలు

- ఘనంగా అన్నదాత సుఖీభవ మూడో విడతక పంపిణీ కార్యక్రమం




శాంతిపురం మండలం మార్చి 13 మనం న్యూస్: ఎన్నికల హామీల్లో భాగంగా రైతన్నలకు అందజేస్తామని ప్రకటించిన ప్రతిష్టాత్మక “అన్నదాత సుఖీభవ” మూడో విడత కార్యక్రమం సందర్భంగా శాంతిపురం మండలంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన 36,473 మంది రైతులకు సుమారు రూ.19.76 కోట్లు మూడో విడత లో భాగంగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగింది అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. అయితే 1,2,3 విడతలు లో భాగంగా మొత్తం 36,473 మంది రైతులకు మొత్తం 67.49 కోట్లు జమ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు సంవత్సరానికి రూ.20,000 వరకు ఆర్థిక సహాయం అందజేస్తోంది. ఈ సహాయం కేంద్ర ప్రభుత్వ ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంతో కలిపి రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరుగుతోంది అని తెలిపారు. కుప్పం కాడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ రైతన్నల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. రైతు బల పడితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఈ ప్రభుత్వం నమ్ముతుంది అని రైతులకు తెలియజేశారు.మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు మాట్లాడుతూ చాలా వరకు గత 20 సంవత్సరాలు ఆగిపోయి నటువంటి బోరు బావుల్లో ఈ రోజు జలకళ సంతరించు కొన్న దానికి ముఖ్య కారకులు ఎల్లప్పుడూ రైతుల శ్రేయస్సుకు పాటు పడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సదా ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కడా పిడి వికాస్ మర్మత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, పిఎంకె హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ , మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు,మార్కెట్ చైర్మన్ మునిరాజు, మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్ ,ఏ యం ఎస్ ఎస్ చైర్మన్ గోపాల్, స్టేట్ లేబర్ డైరెక్టర్ విశ్వనాథ నాయుడు,కుప్పం జనసేన ఇన్చార్జి డాక్టర్ నరేష్, బిజెపి కాంసెన్సీ ఇన్చార్జ్ తులసినాథ్, మరియు పలువురు ఎంపిటిసీలు సర్పంచులు బోర్డు డైరెక్టర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు,వ్య వసాయ ఉద్యానవన పట్టు పరిశ్రమ ప్రకృతి సేద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## టిడిపికి వైద్యం శాంతారామ్ అందిస్తున్న సేవలు అమూల్యం

- పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు

మదనపల్లె, మార్చి 13,మనం న్యూస్ : రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు,టీటీడీ పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారామ్ జన్మదిన వేడుకలు శుక్రవారం నీరుగట్టువారిపల్లి అన్నా క్యాంటీన్ వద్ద రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికారిక సమితి నాయకులు మంగళ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి నిస్వార్థమైన సేవలు అందిస్తూ,బలమైన బీసీ నేతగా ఎదిగారన్నారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధన కోసం ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తూ తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారన్నారు .పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తానున్నానంటూ ముందుకు సాగారన్నారు.నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని,తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని కొనియాడారు.అహర్నిశలు పార్టీ అభ్యున్నతి,కార్యకర్తల శ్రేయస్సు కోసం పనిచేసే వైద్యం శాంతారామ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సాధికారిక సమితి నాయకులు మాంజనాథ్,గ్రామ అధ్యక్షులు రామకృష్ణ,యనమల రామకృష్ణ,మనోహర్, శివకుమార్,యోగేంద్ర, ఈశ్వర్,నరేంద్ర, హరీష్, పాండు కుమార్,అశోక్,గంగాధర్,విష్ణు,పుట్టపర్తి పాండు,మహేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాజలేని పోరాటం



మదనపల్లి: మార్చి16, మనం న్యూస్ : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోందని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాయలసీమ జిల్లాల ఇన్చార్జ్ కవరకుంట్ల జయరాజ్ తెలిపారు. మదనపల్లెలో అన్నమయ్య జిల్లా కన్వీనియం కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఇంటి స్థలాలు మీడియా కమిషన్ ఏర్పాటు పెన్షన్ సౌకర్యం జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య వంటి హక్కుల సాధనకు ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటాల నిర్వహిస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సహకారంతో మార్చి 4న జరిగిన చలో విజయవాడ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. వేలాదిమంది జర్నలిస్టులు విజయవాడ నగరం వీధుల్లో హక్కుల సాధనకు గళమెత్తారని వివరించారు. చలో విజయవాడ కార్యక్రమానికి హాజరైన సమాచార శాఖ మంత్రి పార్థసారథి జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించారని వివరించారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు వివరించారు. సంస్థాగతంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ను బలోపేతం చేసేందుకు స్థానిక నాయకత్వం కృషి చేయాలని వివరించారు అనంతరం సమావేశం మార్చి 31న మదనపల్లి నగరంలో అన్నమయ్య జిల్లా మొదటి మహాసభ నిర్వహిస్తున్నట్లు తీర్మానించింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రులు శాసనసభ్యులు ప్రతిపక్ష నేతలను ఆహ్వానించాలని సమావేశం తీర్మానించింది. కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ రమేష్ బాబు. ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ప్రసాద్ లఆధ్వర్యంలో సమావేశం జరిగింది సమావేశానికి కోకన్వీనర్లు రామకృష్ణ రెడ్డి, నాగరాజు, హిదాయతుల్లా (అప్ప) శ్రీనివాసులు, జాకీర్, చంద్ర, చిత్తూరు జిల్లా కార్యదర్శి షేక్ సలీం, చిత్తూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గిరిశేఖర్, పుంగనూరు నియోజకవర్గం అద్యక్ష కార్యదర్శులు సైఫుల్లా, డాక్టర్ తల్లా శ్రీనివాసులు, సీనియర్ నాయకుడు మంజునాద్, కార్తీక్, రవి తేజ, గంగాధర్ తదితరులు హాజరయ్యారు.

## వేగంగా ప్రజా సమస్యల పరిష్కారం

- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- ప్రజల నుంచి వినతులు స్వీకరణ



(చిత్తూరు,మార్చ్13,మనం న్యూస్): ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిత్తూరు ఎమ్మెల్యే వారి కార్యాలయం ప్రజాదర్బార్ లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీ ఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకుని వినతులు స్వీకరించారు. అర్జీలను సమగ్రంగా పరిశీలించి అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి.. క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు. వినతులను పరిష్కరించి ఆ విషయాన్ని అర్జీదారులకు తెలియజేయాలని, ఆర్థికపరమైన వాటి గురించి ఎప్పుటి లోపల పూర్తి చేస్తామో తెలియజేయాలన్నారు. అర్జీల పరిష్కార విషయంలో జాప్యం లేకుండా చూడాలన్నారు. శుక్రవారం నాటి కార్యక్రమంలో మొత్తం 62 వినతులు అందాయి. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, మున్సిపల్ డీఈ రమణ, హౌసింగ్ డీఈ శ్రీధర్, డీటీ ఇబ్రహీం, మొదలియర్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, తెదేపా నరగ అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి పచ్చయప్ప, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పీలేరులో పల్లె పల్లెకి జనసేన ఉద్యమి కార్యక్రమం

పీలేరు మార్చి 13 మనం న్యూస్: జనసేన పార్టీ ప్రారంభించిన జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉద్యమి పీలేరులో గత కొద్దిరోజులుగా పార్టీ నాయకులు పల్లె పల్లెలో నిర్వహిస్తూ ఉద్యమి కార్యక్రమ లక్ష్యాన్ని నెరవేరుస్తున్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి పీలేరు ఏఎంసి డైరెక్టర్ కలప రవి, జనసేన పీలేరు మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ, ఉపాధ్యక్షులు గురు మోహన్ కార్యదర్శి రాజేష్ జనసేన పార్టీ జనసేన పార్టీ విధివిధానాలని పార్టీ సిద్ధాంతాలని ప్రజలకు వివరిస్తూ జనసేన పార్టీ ప్రాముఖ్యతని కొత్త నాయకుల ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ ఉద్యమి కార్యక్రమం కేవలం సభ్యత్వ నమోదు కార్యక్రమం కాదని పార్టీని పల్లె పల్లెలో విస్తరించేటటువంటి బృహత్తర కార్యమని అన్నారు, ఈ కార్యక్రమం జనసేన పార్టీ కొత్తతరం నాయకులని తయారు చేయడానికి ఒక ఆయుధంగా పార్టీ ఉపయోగించబోతుందని అన్నారు.

# మహిళలంటే గౌరవం లేదు.




- యాదవులంటే లెక్క లేదా..! కిరణ్.
- ఆడవాళ్ళను మోసం చేసి సంపాదించిన సొమ్ము మాకు చెప్పులు కొని లేవు
- మీ నాయకుడు పవన్ కళ్యాణ్ తీసిన సినిమా చూసి అన్న తెలుసుకో
- మా నాయకులను విమర్శించే స్థాయి నీకు లేదు
- వైయస్సార్సీపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గీతా యాదవ్

తిరుపతి ప్రెస్ క్లబ్ మార్చి 13 మనం న్యూస్ :

జనసేన పార్టీ కిరణ్ యాదవులంటే లెక్క లేదా..! కిరణ్, మహిళలంటే నీకు చులకన భావన ఎందుకు కిరణ్!అని వైఎస్ఆర్సిపి మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గీతా యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వైసిపి మహిళా నాయకులు మాట్లాడుతూ నాకు చెప్పులు తీసి ఇచ్చే స్థాయి నీది కాదని,మీ నాన్న,మీ తమ్ముడు,మీరు ఎన్ని బీడాలు అమ్మితే యాదవ కులానికి చెప్పులు కొనిస్తారని,నీ భాష మార్చుకోవాలని హెచ్చరించారు.మేము ఒక ఊరిని దత్తత తీసుకొని వాళ్లని చూస్తున్నామని,మీ కుటుంబాన్ని మొత్తానికి మేము నువ్వు కోరిన ధరలో చెప్పులు కొనిచ్చే సత్తా మాకు ఉందని అన్నారు . నాకు బర్త్ సర్టిఫికెట్ ఉంది అందులో మా తండ్రి పేరు కులం పేరుతో సహాఉంటాయి. అలాగే నీకుందా నీ కులమే నువ్వు సక్రమంగా చెప్పుకోలేని స్థితిలో ఉన్నావని,నేను యాదవ కులంలో పుట్టినందుకు గర్వపడుతున్నానని, యాదవులను చులకనగా చూడడం మానుకోవాలని హెచ్చరించారు.ఆడవాళ్ళని మోసం చేసి సంపాదించిన డబ్బులతో నాకు ఏమి కొనిస్తావు కిరణ్!నువ్వు కష్టపడి కూలి చేసి సంపాదిస్తే ఆలోచిస్తా అన్నారు.నాకు పెరాలసిస్ వచ్చి పోతావని ఆరోపించావు,కానీ ఆడవాళ్ళ జోలికి వెళ్లి ఆడవాళ్లను మోసం చేసిన నువ్వు సుఖ వ్యాధుల బారిన పడకూడదని,నీకు పెద్దమ్మగా సూచన చేస్తున్న అని హితో పలికారు . " మీ పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ తీసిన వకీల్ సాబ్ సినిమా చూసి అయినా ఆడవారిని ఎలా గౌరవించాలో నేర్చుకోవాలని సూచించారు. మీ పార్టీ అధినాయకత్వం,మీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నిన్ను దూరం పెట్టారని,నీ పార్టీలో నీ స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని పేర్కొన్నారు. తిరుపతిని అభివృద్ధి చేసిన ఘనత మా కరుణాకర్ రెడ్డి,యువ నాయకులు అభినయ్ రెడ్డికి చెందుతుందన్నారు.నువ్వు నీ పార్టీ తిరుపతికి ఏమి చేశారో చెప్పాలని అన్నారు , మా పార్టీ నాయకులను విమర్శించే స్థాయి నీది కాదని,ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని కిరణ్ ను హెచ్చరించారు.ఈ సమావేశంలో శారద,పద్మజ, పార్వతమ్మ,శాంతా రెడ్డి, సుశీల,తదితరులు పాల్గొన్నారు.

# మాకు అనుమతులు అక్కర్లేదు... అంతా మా ఇష్టం

- చిన్న అగ్రహారంలో గ్రామకంఠం పరిధిలో చింత చెట్లు నరికివేత?
- అసలు అటవీశాఖ అధికారుల అనుమతులు ఉన్నాయా?
- అనుమతుల బేఖాతరు వెనుక మర్మం ఏమిటి?
- దీనికి సమాధానం ఇవ్వాల్సింది ఎవరు?
- బాధ్యత వహించాల్సింది ఎవరు?
- చెట్ల నరికివేతకు కారణమైన వారిపై చర్యలేవి?



గుడిపల్లి మార్చ్ 13 మనం న్యూస్ :మాకు అనుమతులు అక్కర్లేదు, అంతా మా ఇష్టం అవి చెట్లే కదా, నరికి వేస్తే అడిగే వారు ఉండరేమోనని అనుకున్నారో ఏమో గుడిపల్లి మండలం ఓ. యన్. కొత్తూరు పంచాయతీ చిన్న అగ్రహారం గ్రామంలో వెళ్లే దారిలో గ్రామ కంఠంలో ఉన్న చెట్లను నరికివేసి ఎక్కడికో తరలించారు. ఒకవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృక్ష సంపద పెంపునకై కోట్ల రూపాయలు ఖర్చు చేసి పర్యావరణాన్ని రక్షించాలని, పర్యావరణంలో సమతుల్యత తీసుకురావాలని, మానవ జీవితం నిలబడడానికి కారణభూతమైన ఆక్సిజన్ అందించే చెట్లను విరివిగా పెంచాలని వృక్షో రక్షతి రక్షితః అని మానవ మనుగడకే ఆధారభూతమైన చెట్లను కాపాడాలని ప్రకటనలు ఇస్తూ చెట్లను పెంచడానికి కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తూ ప్రభుత్వపరంగా తమ వంతు బాధ్యత నిర్వహిస్తుంటే, చెట్లను నరికివేసి ఎక్కడికి తరలించారో కూడా తెలియకుండా మమ్మల్ని ఎవరు అడుగుతారులే అనే ధైర్యంతో కొందరు కాంట్రాక్టర్లు విచ్చలవిడితనానికి పాల్పడుతున్నారు. వాల్టా చట్టం ప్రకారం చెట్లను నరకడానికి అటవీ శాఖ అనుమతులు తీసుకోవాల్సింది మరిచిపోయి, అటవీ శాఖ అనుమతులు లేకుండా అటవీ శాఖ అనుమతులు లేకుండా గ్రామ కంఠం ఉన్న చెట్లను తొలగించి వేస్తే ఇప్పటిదాకా అటవీ శాఖ అధికారులు కూడా మౌనం పాటించడం, చెట్ల నరికివేతపై చర్యలు తీసుకోకపోవడంలో మతలబు ఏమిటో అధికారులే తెలిపాల్సి ఉంది. వాల్టా చట్టం ప్రకారం పది చెట్లు నాటిన తర్వాతనే ఒక చెట్టు నరకాలనే నిబంధనలు, చెట్లను నరికితే వాటిని ప్రాంతీయ అటవీ కార్యాలయానికి తరలించాలని పలు నిబంధనలు ఉన్న, వాటిని పాటించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒక్క మొక్కను పెంచడానికి ప్రభుత్వాలు సుమారుగా 1000 (వెయ్యి ) రూపాయల పైగా ఖర్చు చేసి అది పూర్తిగా ఎదిగి ఎంతోమంది జీవితాలకు ప్రాణవాయువు ఆక్సిజన్ అందే విధంగా, రోడ్డుపైన వెళ్లే బాటసారులకు నిలువు నీడ ఇవ్వాలని, పర్యావరణ పరిరక్షణ జరగాలనే ఉద్దేశంతో కిరువైపులా చెట్లను నాటి పెంచి పోషించి పెద్ద చేస్తే, బాటసారులకు నిలువు నీడనిచ్చే ఆ చెట్లను తమ ఇష్ట రాజ్యంగా వేర్లతో సహా నరికివేసి తమ పనులు తాము చేసుకుంటూ పోతుంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కిమ్మనకుండా ఉండడం ఎంతవరకు సమంజసమో అధికారులకే తెలియాలి. ఇప్పటికైనా ఈ విషయంపై అటవీశాఖ అధికారులు స్పందించి చెట్ల నరికివేతకు కారణమైన కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు ఆశిస్తున్నారు. ఈ విషయంపై పంచాయతీరాజ్ శాఖ అటవీ అధికారులను సంప్రదిస్తే చెట్ల నరికివేతకు సంబంధించి ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోలేదని, ఒకవేళ అనుమతులు తీసుకున్న నరికి వేసిన చెట్లను అటవీ శాఖ కార్యాలయానికి తరలించాలని, అనుమతులు లేకుండా చెట్లను నరికివేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అనుమతులు లేకుండా చెట్లను నరికి వేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.


# అన్నదాత గుండెల్లో ఆనందం నింపిన సీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ

- ఎస్ఆర్ పురం మండలం ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తా... ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్




ఎస్ఆర్ పురం మర్చి 13 మనం న్యూస్... ఎస్ఆర్ పురం మండలాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు శుక్రవారం ఎస్ఆర్ పురం మండలం రామకృష్ణాపురం గ్రామంలో సుమారు 24 లక్షల రూపాయల నిధులతో వేసిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు.ఒడ్డుపల్లి వద్ద ఐదు లక్షల రూపాయల మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు..అనంతరం చేకూరీ వారి ఇండ్లు గ్రామంలో సుమారు పది లక్షల రూపాయల సిమెంట్ రోడ్డును ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగం ప్రారంభించారు...తరువాత వేణుగోపాలపురం పంచాయతీ చిన్న బపనపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు ప్రారంభించారు. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.. ప్రజల వద్ద అర్జీలు స్వీకరించారు..అనంతరం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో 47 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు... అనంతరం కటికపల్లి మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యారు ఇది తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అలాగే జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షణ్ముగం వేమన నాయుడు ఇంటికి వెళ్లి పరామర్శించారు..ఎస్ఆర్ పురం మండల కేంద్రంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో 3 వ విడత రైతుల ఖాతాలో 20 కోట్ల 43 లక్షలు డబ్బులు జమ చేసే కార్యక్రమంలో రైతులకు చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ మరియు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి..ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పురం మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు సహకార సంఘ చైర్మన్ నిరంజన్ రెడ్డి, ఎంపీడీవో వనజ, జిల్లా కార్యదర్శి రాజశేఖర్ నాయుడు మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ సిసి రోడ్డు కాంట్రాక్టర్ లు పైనేని బాలాజీ, ధనుంజయ నాయుడు వాటర్ ప్లాంట్ కాంట్రాక్టర్ రాకేష్ , టిడిపి నాయకులు రామిరెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు చందు, చార్లెస్,టిడిపి మాజీ యువత అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి జీవన్ రెడ్డి మాజీ సర్పంచ్ కుప్పయ్య, జయరాజ్, ఢిల్లీ, ప్రభాకర్, త్యాగరాజు నాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముంబై ఎగ్జిబిషన్ లో 'కూల్ సిటీ' గా మెరిసిన శ్రీసిటీ




శ్రీసిటీ, మార్చి 13, 2026:ముంబైలో ఈ నెల 12–14 తేదీల మధ్య జరుగుతున్న 'ACREX ఇండియా 2026' ఎగ్జిబిషన్ లో 'కూల్ సిటీ'గా శ్రీసిటీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీసిటీలోని పలు ప్రముఖ ఏసీ కంపెనీలు, ఇతర అనుబంధ పరిశ్రమలు ఈ ప్రదర్శనలో పాల్గొని, HVAC&R (Heating, Ventilation, Air Conditioning & Refrigeration) తయారీ కేంద్రంగా శ్రీసిటీ ప్రాధాన్యతను చాటాయి.దక్షిణ ఆసియాలో HVAC&R రంగానికి సంబంధించిన ప్రముఖ ఎగ్జిబిషన్ గా గుర్తింపు పొందిన 'ACREX ఇండియా 2026' ను Indian Society of Heating, Refrigerating and Air Conditioning Engineers (ISHRAE) అనే సంస్థ నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్త తయారీ సంస్థలు, ఆవిష్కర్తలు, విధాన రూపకర్తలు, పరిశ్రమ ప్రముఖులు తమ అత్యాధునిక సాంకేతికతలు, పర్యావరణహిత పరిష్కారాలు, భవిష్యత్తు వ్యవస్థ మార్పులను పరిచయం చేయడానికి ఇదొక మంచి వేదికగా నిలుస్తుంది.దీనిపై శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి స్పందిస్తూ, శ్రీసిటీలోని HVAC పారిశ్రామిక అనుకూల వాతావరణ ప్రదర్శనతో పాటు పరిశ్రమల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఈ ఎగ్జిబిషన్ ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ప్రస్తుతం భారతదేశంలో తయారయ్యే ఎయిర్ కండిషనర్లలో దాదాపు 40 శాతం శ్రీసిటీలోనే తయారవుతున్నాయని ఆయన తెలిపారు. LG, Daikin కంపెనీల విస్తరణలతో ఈ వాటా 2027 నాటికి 60 శాతానికి, 2028 నాటికి 70 శాతానికి పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఎగ్జిబిషన్ లోని శ్రీసిటీ స్టాల్ లో ప్లగ్–అండ్–ప్లే మౌలిక సదుపాయాలు, పోర్ట్ ఆధారిత లాజిస్టిక్స్ అనుకూలతలు, నైపుణ్య మానవ వనరులు, సమగ్ర రవాణా అనుసంధానం వంటి శ్రీసిటీ పారిశ్రామికవాడ ప్రత్యేకతలతో పాటు పలు ఏసీ కంపెనీల ఉత్పత్తుల నమూనాలను ప్రదర్శించారు. ఈ సౌకర్యాల కారణంగానే దేశంలోని దాదాపు అన్ని ప్రముఖ ఏసీ సంస్థలు శ్రీసిటీలో స్థావరాలు ఏర్పాటు చేసుకునేందుకు మొగ్గుచూపుతున్నాయని, ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులు దేశీయ అవసరాలను తీర్చడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు కూడా ఎగుమతి అవుతున్నాయని మార్కెటింగ్ ప్రతినిధులు హైలైట్ చేశారు.కాగా, శ్రీసిటీలో ప్రస్తుతం డైకిన్, ఎల్జి, హావెల్స్, బ్లూస్టార్, అంబర్ ఎంటర్ప్రైసెస్, హైసెన్స్, థెర్మాక్స్, క్యారియర్ వంటి ప్రముఖ సంస్థలతో పాటు నైడెక్, పానాసోనిక్ లైఫ్ సొల్యూషన్స్, అదెలా ఎలక్ట్రానిక్స్ సహా మొత్తం 32 విడి భాగాల సరఫరా కంపెనీలు ఏర్పాటై, దేశంలో అతిపెద్ద ఏసీ ల తయారీ హబ్ గా మారుతోందని మరోసారి ఈ ఎగ్జిబిషన్ ద్వారా రుజువైంది

## ప్రజా దర్బార్ లో 38 అర్జీలు స్వీకరణ

- కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం



తిరుపతి మార్చి 13 మనం న్యూస్ : తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి మన్నూరు సుగుణమ్మ నివాసం వద్ద ఈ రోజు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను సుగుణమ్మ కి వినిపించారు.ఈ సందర్భంగా మొత్తం 38 అర్జీలు స్వీకరించబడినట్లు తెలిపారు. అందులో కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్ ద్వారా మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. మిగిలిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు లిఖితపూర్వకంగా తెలియజేసి త్వరితగతిన పరిష్కారం చూపించాలని సూచించారు.ప్రజల సమస్యలు తమకు ముఖ్యమని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం తన బాధ్యత అని మన్నూరు సుగుణమ్మ ఈ సందర్భంగా తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ , దంపూరు భాస్కర్ యాదవ్ , మన్యం శ్రీనివాసులు , మునిశేఖర్ రాయల్ , ఆ ముదాల తులసి రామ్ , రామ్మూర్తి రాయల్ , అశోక్ గారు, బాలసుబ్రహ్మణ్యం రెడ్డి , కేవి రమణ ,శంకరన్ , వెంకటేష్ ,మురళి ,విశ్వనాథం ,తిరుపతి మహిళా అధ్యక్షురాలు బ్యాంక్ శాంతమ్మ , పార్లమెంట్ సెక్రటరీ రేవతి , సూర్య కుమారి ,కాందాటి లత మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు పొలం వద్దకే వెళ్లి రైతు భరోసా చెక్కులను అందించిన ఎమ్మెల్యే ఆదిమూలం




పిచ్చాటూరు మార్చి 13 మనం న్యూస్: సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుక్రవారం అప్పం పట్టు గ్రామంలోని రైతుల పొలాల వద్దకే వెళ్లి పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రైతుల పొలాల వద్ద క్షేత్ర సందర్శన చేసి ఆ పొలం స్థితిగతులను ఆరా తీసి ఆ పొలానికి కావలసిన అవసరాలను వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా రైతులకు అక్కడికక్కడే అందించారు. దీంతో రైతులకు నగదు అందించడంతోపాటు వారి పంట స్థితిగతులను తెలుసుకుంటూ రైతుల్లో మనోధైర్యం కల్పించినట్లు అవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏ ఏం సీమాజీ చైర్మన్ ఇళంగోవన్ రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం, ఏవో సంజీవరెడ్డి రైతులు పాల్గొన్నారు .

## పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ టీవీ లైవ్ తిలకించిన సింగల్ విండో చైర్మన్ జయ చంద్ర నాయుడు

పిచ్చాటూరు మార్చి 13 మనం న్యూస్ :శుక్రవారం పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన సీఎం చంద్రబాబు నాయుడు టీవీ లైవ్ కార్యక్రమాన్ని రైతులతో కలిసి సింగల్ విండో చైర్మన్ జయచంద్ర నాయుడు విండో కార్యాలయంలో తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025- 26వ సంవత్సరానికి మూడో విడత చెక్కులను పంపిణీ చేసి రైతుకి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కు పీఎం నరేంద్ర మోడీ లకు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో విండో సీఈవో దొరస్వామి సింగల్ విండో డైరెక్టర్ జయచంద్ర రైతులు తదితరులు పాల్గొన్నారు .

## మొల్ల రామాయణం పూజ్యనీయ గ్రంథం




పుత్తూరు మార్చి 13 మనం న్యూస్: తొలి తెలుగు కవయిత్రి గా పేరుగాంచిన మొల్ల రాసిన రామాయణం తెలుగు వారికి పూజ్యనీయ గ్రంథమని డాక్టర్ మన్యం నరసింహులు అన్నారు. తెలుగులో రామాయణ గ్రంథం రాసిన మొల్ల జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది..ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో తెలుగు శాఖ ఆధ్వర్యంలో మొల్ల జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు మాట్లాడుతూ 16వ శతాబ్దానికి చెందిన మొల్ల రామాయణాన్ని చాలా సరళంగా, అందంగా, ప్రజల భాషకు దగ్గరగా రచించిందని తెలిపారు.. తెలుగు సాహిత్యానికి మొల్ల చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం 2017 లో మొల్ల చిత్రంతో తపాలా బిళ్ళను విడుదల చేసిందని డాక్టర్ మన్యం నరసింహులు అన్నారు.. పండిత పామరభేదం లేకుండా సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా రామాయణాన్ని రాసిన మొల్ల తెలుగు ప్రజలకు పూజ్యనీయురాలని, మొల్ల జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి కళాశాల తెలుగు శాఖ ధన్యవాదాలు తెలిపింది.. ఈ కార్యక్రమంలో డాకర్ పూజారి వెంకటేశన్, డాక్టర్ వి.వాసవి, డాక్టర్ జి. గంగయ్య, డాక్టర్ మురళీమోహన్ రెడ్డి, నాగరాజ, లక్ష్మి, జ్యోతి తదితర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు..

## రోడ్డు భావన శాఖ మంత్రికి వినీత పత్రం అందించిన పోతుగుంట విజయబాబు



పుత్తూరు మార్చి 13 మనం న్యూస్ :రోడ్లు, భవనాల శాఖకు సంబంధించి నగరి నియోజకవర్గం పరిధిలోని రెండు హై లెవల్ బ్రిడ్జిలు, ఒక కాజ్ వే పనులను పూర్తి చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన రెడ్డి గారిని కోరారు. శుక్రవారం విజయవాడలో దీనికి సంబంధించి ఒక వినతిపత్రం అందించారు. నగిరి పట్టణ పరిధిలోని అరక్కోణం - రేణిగుంట రోడ్డు 29/6-10 కిలోమీటర్ వద్ద కుశస్థలి నదిపై హై లెవెల్ బ్రిడ్జి మరియు చెక్ డ్యామ్ నిర్మించాలని కోరారు. ఈ రోడ్డులో కుశస్థలి నదిపై చాలా ఏళ్ళ క్రితం నిర్మించిన కాజ్ వే వర్షాలకు కొట్టుకుపోయిందని తెలిపారు. తాత్కాలికంగా కాజ్ వే నిర్మించినప్పటికీ, ఈ రోడ్డుపై శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగ నియోజకవర్గంలోని పుత్తూరు పట్టణంలో అనంతపురం - చెన్నై రోడ్డు లోని 317/8 కిలోమీటర్ వద్ద ఉన్న ఉప్పు కాల్వ పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. పుత్తూరు పట్టణం నుంచి తిరుపతికి రాకపోకలు సాగించే మార్గంలో ఓవర్ బ్రిడ్జికి 150 మీటర్ల దూరంలో ప్రస్తుతం ఉన్న ఇరుకైన బ్రిడ్జి వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉందన్నారు. తరచూ ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అందువల్ల ఈ ప్రాంతంలో హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. వడమాలపేట పట్టణ పరిధిలోని చీమలవారి వాగు వద్ద 308/4 కిలోమీటర్ల వద్ద రైల్వే బ్రిడ్జి కింద లో లెవెల్ కాజ్ వే పూర్తిస్థాయిలో దెబ్బతిందని తెలిపారు.

# అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

- పీఎం _ కిసాన్ అన్నదాత సుఖీభవతో రైతులకు భరోసా
- తెలుగుదేశం పార్టీ నాయకుల ప్రశంసలు



మదనపల్లె, మార్చి 13,మనం న్యూస్ : అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని,పీఎం – కిసాన్ అన్నదాత సుఖీభవతో రైతులకు భరోసా కల్పిస్తోందని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రశంసించారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ఏపీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రైతన్నలకు ఉగాది కానుకగా అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం మూడో విడత నిధులను శుక్రవారం వారి ఖాతాల్లో జమ చేశారు.రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,మదనపల్లి రూరల్ అధ్యక్షుడు దేవరింటీ శ్రీనివాసులు,మదనపల్లి పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగుర్ వలి (షో ఆఫ్ శీనా)ల సంయుక్త ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి రాజంపేట పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి రూ.20,000 వరకు ఆర్థిక సహాయం అందుతోందని,2025–26 ఆర్థిక సంవత్సరానికి రైతుల ఖాతాల్లో రూ.8,985.40 కోట్లు జమ చేయబడిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు.ఈరోజు మూడో విడత కింద రూ.6,000 రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు.రైతన్నలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ,వ్యవసాయాన్ని బలోపేతం చేసే దిశగా అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం నిజంగా రైతులకు వరమని వారు వెల్లడించారు.సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు – సూపర్ హిట్ కావడంతో అన్నివర్గాల వారు ఆనందంగా ఉన్నారన్నారు.కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో సరికొత్త పుంతలు తొక్కాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా రామసముద్రం సింగిల్ విండో ఛైర్మనుగా నియమితులైన సీతప్పను శాలువ,పూల మాలతో ఘనంగా సన్మానించారు.పార్టీకి ఆయన చేసిన సేవలకు తగిన ప్రతిఫలం లభించిందని,భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ నాయకులు మంగళ ప్రభాకర్,మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ రామానుజులు,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ముద్దుకృష్ణ నాయుడు,మడికయ్యల శివాలయం డైరెక్టర్ కళిశం ప్రకాష్ నాయుడు,యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ధన యాదవ్,ప్రణవ్ రాయల్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్లకోమా రహిత ప్రపంచం కోసం ఐక్యత అవసరం


- డీ.హెచ్.ఈ.వో మహమ్మద్ రఫీ




కలికిరి మార్చి 13 మనం న్యూస్ : గ్లకోమా రహిత ప్రపంచం కోసం ఐక్యంగా ఉద్యమించి గ్లకోమా అనే కంటి జబ్బు పై ప్రజలకు అవగాహన కల్పిద్దామని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. డి.ఎమ్.హెచ్.వో ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక మండల కేంద్రం లోని సోషల్ వెల్ఫేర్ మహిళా రెసిడెన్సియల్ కళాశాల లో విద్యార్థులకు మరియు గడి గ్రామం లో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా ప్రపంచ గ్లకోమా దినోత్సవం పురస్కరించుకుని గ్లకోమా పై అవగాహన కల్పించి కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటిలో ఒత్తిడి పెరగడం వల్ల కలిగే ఆప్టిక్ నాడిని దెబ్బతీసే కంటి వ్యాధుల సమూహం కంటి నుండి మెదడుకు దృశ్య సమాచారన్ని ప్రసారం చేయడానికి బాధ్యత వహించే ఆప్టిక్ నాడికి కోలుకోలేని నష్టాన్ని కల్గిస్తుందన్నారు. సకాలంలో చికిత్స అందించకుంటే పూర్తిగా అంధత్వానికి దారి తీస్తుందన్నారు. ఈ వ్యాధికి కంటి మందులు, లేజర్ చికిత్స, ఆపరేషన్ ద్వారా ఉన్న కంటిచూపు దెబ్బ తినకుండా కాపాడవచ్చునని తెలిపారు. గ్లకోమా వ్యాధి లక్షణాలు ప్రారంభం లో ఎలాంటి లక్షణాలు కనపడవని. దీనిని గుర్తించే సరికి వ్యాధి ముదిరి పోతుందని అన్నారు. కంటి నరాల్లో ఒత్తిడి పెరిగి హటాత్తుగా కన్ను నొప్పి రావడం, తలనొప్పి వస్తుంది. 40సంవత్సరాల పైబడిన వారు తరచు కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు. కన్ను ఎర్రగా మారడం, నీరు కారడం, నొప్పి, లైట్ చూసినపుడు దాని చుట్టూ ఎర్రని వలయంలా కనిపిస్తుందని అన్నారు. ఈ వ్యాధి వంశపారంపార్యంగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. స్టెరాయిడ్స్ వాడకం పూర్తిగా తగ్గించాలని కోరారు. చీకటిలో మొబైల్, లాప్టాప్ చూడరాదని అన్నారు. ప్రతీ అరగంట కు ఒకసారి కంటికి ఐదు నిముషాలు విశ్రాంతి ఇవ్వాలని తెలిపారు. బి. పీ, షుగర్ అదుపులో ఉంచుకోవాలని కోరారు. ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా సనాలు చేయాలని సూచించారు . ప్రతీ సంవత్సరము 12.8%మంది గ్లకోమా వ్యాధి బారిన పడుతున్నారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్య కరమైన ఆహారం తీసుకుంటూ జీవన శైలిని పాటిస్తూ కంటి జబ్బులు రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్లకోమా ను తొలి దశ లోనే గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సి.హెచ్.వో శాంతకుమారి, ఎమ్.ఎల్.హెచ్.పి భానుప్రియ ,ఏ.ఎన్.ఎమ్ ధనలక్ష్మి,ఆశాకార్యకర్తలు రాణి, నౌషాద్ 104 సిబ్బంది పాల్గొన్నారు

# ఉగాదికి స్వాగతం

- ఐదు రాష్ట్రాల నుంచి పోటీ 175 మంది కథలు
- శ్రీ వసంత వీచిక పుస్తక ఆవిష్కరణ
- డాక్టర్ లింగుంట్ల రమేష్ నాథ్ 75 వ జన్మదిన వేడుకలు
- విశ్వశ్రీ సాహితీ సమాఖ్య అధ్యక్షులు ఆచార్య గార్లపాటి దామోదర్ నాయుడు.
- రిచ్ గోబల్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ లింగుంట్ల రమేష్ నాథ్




తిరుపతి ప్రెస్ క్లబ్ మార్చి 13 మనం న్యూస్ : తెలుగువారి గొప్ప పండుగ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగానే మార్చి 15 ఆదివారం నాడు ఉగాదికి స్వాగతం పలుకుతూ నాలుగు నెలలకు ముందే ప్రకటించిన విధంగా జాతీయస్థాయిలో ఉగాది కథల పోటీలు ఐదు రాష్ట్రాల నుంచి 175 మంది సాహితీ కథలు అందులో గెలుపొందిన వారికి బహుమతులను పారితోష్టకమును అందజేయడం జరుగుతుందని అలాగే ఉగాది పండుగ విశిష్టతను తెలియజేసే విధంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు రిచ్ గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ లింగుంట్ల రమేష్ నాథ్ 75 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని విశ్వశ్రీ సాహితీ సమాఖ్య అధ్యక్షులు ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ఆదివారం పది గంటల నుంచి కచ్చపి ఆడిటోరియంలో ఉగాదికి స్వాగతం పలుకుతూ అనేక కార్యక్రమాలు తో పాటు ఐదు రాష్ట్రాల నుంచి వచ్చిన కథలలో 18 కథలో ఎంపిక చేసి శ్రీ వసంత వీచిక అనే పేరుతో ప్రత్యేక సంచికను ముద్రించామని ఆ పుస్తకమును అదే రోజు ఆవిష్కరిస్తారని తిరుపతికి చెందిన విశ్వశ్రీ సాహిత్ సమాఖ్య మరియు రీచ్ గోటల్ ఫౌండేషన్ సేవా సంస్థలు సంయుక్తంగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. అలాగే సాహితీ సభ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి సురవరం ప్రతాపరెడ్డి, తెలంగాణ తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలిదండ నిత్యానందరావు ముఖ్య అతిధిగా హాజరవుతారు. అలాగే సంచిక రూపకల్పనలో, బహుమతుల ఎంపికలో పాల్గొన్న న్యాయ నిర్ణేయతలు ఆచార్య మధురాంతకం నరేంద్ర, ఆచార్య కొలకలూరి మధుజ్యోతి ముఖ్య అతిదులుగా పాల్గొంటారు. డాక్టర్ గంగిశెట్టి లక్ష్మీనారాయణ ఉగాది ప్రాశస్త్యం గురించి వివరిస్తారన్నారు. ఈ ఉత్సవంలో భాగంగా శ్రీ వసంతవీచిక పుస్తక ఆవిష్కరణ, కథల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం, తిరుపతి నగరంలో సాహితీ కళా సేవా రంగాలలో విశేష కృషి చేస్తున్న సంస్థల ప్రతినిధులకు సత్కారం ఉంటుందని తెలిపారు. భోజనానంతరం సాయంత్రం ఐదు గంటల వరకు జనరంజకమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని అలాగే విందు కొనసాగుతుందని తెలిపారు.

# తిరుమల శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు..



తిరుమల, డిసెంబర్ 07,మనం న్యూస్:తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శృంగేరి శారదా పీఠం పీఠాధిపతి విధూ శేఖర భారతి మహా స్వామీజీ,గోవిందానంద సరస్వతి స్వామీజీ, కేంద్ర మంత్రి ఎల్ మురుగన్, తమిళనాడు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు నైనర్ నాగేంద్రన్,తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## అన్నదాత గుండెల్లో ఆనందం నింపిన సీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ!

- ఎమ్మెల్యే మురళీమోహన్!




పూతలపట్టు మార్చి 13 మనం న్యూస్:సీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం అన్నదాత గుండెల్లో ఆనందం నింపిందని ఆనందం రైతుల ముఖంలో చిరునవ్వుగా క నిపిస్తుందని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆనందం వ్యక్తపరిచారు శుక్రవారం పూతలపట్టు నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి కార్యాలయ ఆవరణంలో ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు మాట్లాడుతూ పూతలపట్టు నియోజకవర్గానికి 5 మండలాలకు సంబంధించి రైతు ఖాతాల్లో టీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 19.27 కోట్లు రూపాయలు మొత్తం 33,881 మంది రైతులు లబ్ధిపొందారని తెలియజేశారు పీఎం కిసాన్ పథకాన్నీ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం సాయంత్రం ప్రారంభించడం జరిగిందన్నారు అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించినట్లు తెలియజేశారు ఇందులో భాగంగానే పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పూతలపట్టుమండల అభివృద్ధి కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ పథకాలను లాంఛనంగా ప్రారంభించారు ఐరాలమండలానికి సంబంధించి 3.62కోట్లు యాదమరి మండలానికి 3.37 కోట్లు బంగారుపాళ్యం మండలానికి 5.14 కోట్లు పూతలపట్టు మండలానికి 3.46 కోట్లు తవణంపల్లి మండలానికి 3.67 కోట్లు రూపాయలు రైతులకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు ఈ తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల కోసం ఏమి చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దొరబాబు చౌదరి వ్యవసాయ అధికారిని మధురవాణి ఏపీఎం సంధ్యారాణి తాసిల్దార్ రమేష్ బాబు జడ్పీటిసి సభ్యురాలు దేవిక సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథం తెలుగుదేశం నాయకులు గుంటూరు మురళి మాజీ మండల కన్వీనర్ చంద్రమౌళి ఏకాంబరం కార్తికేయ చౌదరి గణపతి చిరంజీవి నాయుడు

ఎంపీడీవో నాగరాజు డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు ఏవో సుధాకర్ నాయకులు గుంటూరు మురళి, మాజీ మండల కన్వీనర్ చంద్రమౌళి ఐదు మండలాలకు సంబంధించిన కన్వీనర్లు పాల్గొన్నారు